తెలుగు దినపత్రిక

# డైలీ రిపోర్ట్

DAILY REPORT








సంపుటి: 1 సంచిక: 61 పేజీలు: 4 ఎడిటర్ : బక్క రవీందర్ ప్రచురణ: తెలంగాణ గురువారం 3-10-2024 వెల: 5/రూ -


## ప్రపంచయుద్ధం దిశగా పశ్చిమాసియా ఘర్షణలు!

**ఇజ్రాయెల్, ఇరాన్ రగడపై సర్వత్రా ఆందోళనలు**

**లెబనాన్, యెమన్, గాజాల్లో ఇప్పటికే కుంపట్లు**



ఇజ్రాయెల్‌పై ఇరాన్ కురిపించిన క్షిపణుల వర్షం రక్షణ నిపుణులతో పాటు ప్రపంచ దేశాలన్నింటినీ ఆందోళనకు గురి చేస్తోంది. ఇది మూడో ప్రపంచ యుద్ధానికి ఆరంభ సూచికేనంటూ వెల్లువెత్తుతున్న విశ్లేషణలతో ఇంటర్నెట్ హోరెత్తిపోతోంది. రెండు రోజులుగా సోషల్ మీడియాలో ఇదే ట్రెండింగ్ టాపిక్‌గా మారింది. ఆన్‌లైన్‌లో లక్షలాది పోస్టులు వెల్లువెత్తుతున్నాయి.

2లో

## హరియాణాలో ఎన్నికల కుస్తీ!

**కాంగ్రెస్, బీజేపీ మధ్య ముఖాముఖి పోటీ.. ప్రతికూల పవనాల్లో కమలం ఎదురీత**

**జేజేపీ, ఐఎన్ఎల్‌డీ ప్రభావంపైనే ఆశలు**

**జవాన్, పహిల్వాన్, కిసాన్.. ఆ పార్టీ సవాళ్లు**



న్యూఢిల్లీ: హరియాణాలో బీజేపీకి ప్రతికూల పవనాలు వీస్తున్నాయా!? పదేళ్లుగా అధికారంలో ఉండడం ఆ పార్టీ, ప్రభుత్వంపై వ్యతిరేకతకు కారణమవుతోందా!? రైతులు, కుస్తీ యోధులు, నిరుద్యోగం, ముఠా తగాదాలు ఇందుకు ఆజ్యం పోస్తున్నాయా!?

# చౌకబారు రాజకీయం!

## అక్కినేని కుటుంబాన్ని ప్రస్తావిస్తూ.. కేటీఆర్‌పై మంత్రి సురేఖ అనుచిత వ్యాఖ్యలు

**సమంత విడాకులు, డ్రగ్స్,ఫోన్ ట్యాపింగ్‌తో బ్లాక్ మెయిల్ ఆరోపణలతో కలకలం**

**సురేఖ మాటలు సరికాదంటూ రాజకీయ, సినీ ప్రముఖుల నుంచి విమర్శలు**

**రాజకీయాల కోసం సినీ పరిశ్రమ మహిళలపై దుష్ప్రచారం చేయొద్దంటూ మండిపాటు**

**కొండా సురేఖ మెడలో నూలు దండ వేసిన ఘటనపై బీఆర్ఎస్ సోషల్ మీడియా ట్రోలింగ్‌తో వివాదం మొదలు**

**బట్టలూడదీసి కొడతామన్న సురేఖ.. ఫినాయిల్‌తో నోరు కడుక్కోవాలన్న కేటీఆర్**

**అక్కినేని కుటుంబాన్ని ప్రస్తావిస్తూ కేటీఆర్‌పై సురేఖ ఆక్షేపణీయ వ్యాఖ్యలు**

**తీవ్రస్థాయిలో విరుచుకుపడిన బీఆర్ఎస్ శ్రేణులు.. లీగల్ నోటీసు ఇచ్చిన కేటీఆర్**



హైదరాబాద్: కాంగ్రెస్, బీఆర్ఎస్ మధ్య.. మంత్రి కొండా సురేఖ, మాజీ మంత్రి కేటీఆర్‌ల మధ్య రాజకీయ వివాదం 'చౌకబారు' మలుపు తీసుకుంది. సినీనటి సమంత విడాకులు, రకుల్ ప్రీత్‌సింగ్ పెళ్లి, డ్రగ్స్, ఫోన్ ట్యాపింగ్ వ్యవహారాలను లేవనెత్తుతూ కేటీఆర్‌పై మంత్రి కొండా సురేఖ చేసిన అనుచిత వ్యాఖ్యలు తీవ్ర దుమారం రేపాయి. బాధ్యతగల మంత్రి హోదాలో ఉన్న ఆమె.. నైతికతను పట్టించుకోకుండా అక్కినేని నాగార్జున కుటుంబంపై ఆక్షేపణీయ వ్యాఖ్యలు చేయడం, దానికి కేటీఆర్ బాధ్యుడంటూ ఆరోపణలు చేయడంతో కలకలం మొదలైంది. రాజకీయ నేతలు, సినీ ప్రముఖులు కొండా సురేఖ వ్యాఖ్యలను తీవ్రంగా తప్పుపడుతున్నారు. రాజకీయపరమైన వివాదాల్లోకి సంబంధం లేని ఓ కుటుంబ అంతర్గత వ్యవహారాన్ని లాగడం, ఉచితానుచితాలను పట్టించుకోకుండా ఇష్టం వచ్చిన ఆరోపణలు చేయడం సరికాదని మండిపడుతున్నారు. తెలంగాణలో మహిళలంతా సంబురంగా జరుపుకొనే బతుకమ్మ పండుగ వేళ.. మహిళలపై అనుచిత వ్యాఖ్యలు, మహిళలే ఆక్షేపణీయ విమర్శలు చేయడం చర్చనీయాంశంగా మారింది. ఈ మొత్తం వివాదం వెనుక ఇటీవల మంత్రి కొండా సురేఖ మెదక్ పర్యటన సందర్భంగా జరిగిన ఘటన, దానిపై బీఆర్ఎస్ పేరిట సోషల్ మీడియాలో జరిగిన ట్రోలింగ్‌తో బీజం పడింది.

2లో



## పవన్ దీక్ష విరమణ

**తిరుమల శ్రీవారిని దర్శించుకుని**

**11 రోజుల ప్రాయశ్చిత్త దీక్ష ముగింపు**

**స్వామి పాదాల చెంత వారాహి డిక్లరేషన్**

**జనసేనాని వెంట ఇద్దరు కుమార్తెలు**

**చిన్నకుమార్తెతో డిక్లరేషన్‌పై సంతకం**

**మైనర్ కావడంతో తండ్రిగా ఆయన కూడా**


**నేడు తిరుపతిలో పవన్ సభ**

తిరుమల: జనసేన అధినేత, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తిరుమల శ్రీవారిని దర్శించుకుని ప్రాయశ్చిత్త దీక్షను విరమించారు. తిరుమల లడ్డూ కల్తీ వ్యవహారం నేపథ్యంలో 11 రోజులపాటు ప్రాయశ్చిత్త దీక్ష చేపట్టిన ఆయన మంగళవారం సాయంత్రం అలిపిరి నడకమార్గంలో తిరుమల చేరుకున్నారు. బుధవారం ఉదయం వీఐపీ బ్రేక్ సమయంలో కుమార్తెలు ఆద్య, పొలెనా అంజనతో కలిసి మహాద్వారం గుండా ఆలయంలోకి వెళ్లారు. వైకుంఠం క్యూలైన్ ద్వారా దర్శకుడు త్రివిక్రమ్ శ్రీనివాస్, ఆర్ట్ డైరెక్టర్ ఆనంద్‌సాయి వచ్చే వరకు రంగనాయక మండపం వద్ద ఆయన వేచి ఉన్నారు.

## సురేఖ వ్యాఖ్యలపై సర్వత్రా ఆగ్రహం

**వెనక్కి తీసుకొని క్షమాపణ చెప్పాలని**

**రాజకీయ, సినీ ప్రముఖుల డిమాండ్**



2లో

హైదరాబాద్: రాష్ట్ర మంత్రి కొండా సురేఖ చేసిన వ్యాఖ్యలను తక్షణమే ఉపసంహరించుకొని భేషరతుగా క్షమాపణ చెప్పాలనే డిమాండ్ సర్వత్రా వినిపిస్తున్నది. కేటీఆర్‌పై ఆమె చేసిన వ్యాఖ్యలపై ఓవైపు గులాబీ శ్రేణులు మండిపడుతుండగా మరోవైపు సినీ ప్రముఖులు అసహనం వ్యక్తంచేస్తున్నారు.



## హైడ్రా పేరిట వసూళ్లు నిరూపిస్తే మూసీలో దూకుతా: మహేశ్‌గౌడ్

**నిరూపించలేకపోతే నువ్వు దూకుతావా?**

**కేటీఆర్‌కు పీసీసీ చీఫ్ మహేశ్‌గౌడ్ సవాల్**

**మహిళలను బీఆర్ఎస్‌లో ఎదగనివ్వరు: మంత్రి కొండా సురేఖ**

హైదరాబాద్: బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఏం చదువుకున్నారో అర్థం కావడం లేదని, రాహుల్ గాంధీకి, మూసీకి, హైడ్రాకు ఏం సంబంధముందని ఆయన మాట్లాడుతున్నారని టీపీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్‌గౌడ్ ప్రశ్నించారు. హైడ్రా పేరిట వసూళ్లు చేసినట్టు నిరూపిస్తే తాను పురానాపూల్ బ్రిడ్జి మీద నుంచి మూసీలో

2లో

## చెత్తపన్ను రద్దు

**ఐదేళ్లూ చెత్త తీయకుండానే పన్నేశారు: సీఎం**

**పోలవరం రెండేళ్లలో పూర్తి**

**పీపీపీలో బందరు పోర్టు**

**2025 డిసెంబరు నాటికి అందుబాటులోకి..**

**జనవరి ఒకటి నుంచి పీ-4 పథకం అమలు**

**దీపావళి నుంచి ఉచిత గ్యాస్ సిలిండర్ల పథకం**

**బందరులో బాబు పర్యటన**

**పోర్టు పనుల పరిశీలన**

**మెడికల్ కళాశాలకు పింగళి వెంకయ్య పేరు**



మచిలీపట్నం, అక్టోబరు 2: చెత్తపన్నును రద్దు చేస్తున్నట్లు ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రకటించారు. కృష్ణా జిల్లా మచిలీపట్నంలోని టీటీడీ కల్యాణ మండపం ఆవరణలో స్వచ్ఛతే సేవ, మహాత్మా గాంధీ, లాల్ బహదూర్ శాస్త్రి జయంతి కార్యక్రమాల్లో బుధవారం ఆయన పాల్గొన్నారు. గాంధీజీ, శాస్త్రి ఫొటోలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. మహాత్మాగాంధీ మంచి చేశారు కాబట్టి నేటికీ ఆయన్ను మననం చేసుకుంటున్నామని చంద్రబాబు పేర్కొన్నారు.

2లో

# తాగి మరియు ఫోను మాట్లాడుతూ వాహనాలు నడపరాదు...

ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి సిఐ ప్రవీణ్ రెడ్డి ...

ట్రాన్స్ పోర్ట్ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి సిఐటియు రాష్ట్ర కమిటీ సభ్యులు కే రాజయ్య...

పటాన్చెరు టౌన్ డిసిఎం డ్రైవర్ల సమావేశం...






**పటాన్ చెరువు,అక్టోబర్02 ( డైలీ రిపోర్ట్):** పటాన్చెరు పట్టణ డీసీఎం డ్రైవర్ల సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా పటాన్చెరు సీఐ ప్రవీణ్ రెడ్డి హాజరై మాట్లాడారు, ఆయన మాట్లాడుతూ డ్రైవర్లు మద్యం తాగి మరియు ఫోన్ మాట్లాడుకుంటూ డ్రైవింగ్ చేయరాదని ఆయన అన్నారు, అలా చేయడం ద్వారా ప్రమాదాలు జరుగుతున్నాయని అనేకమంది జీవితాలు కోల్పోతున్నారని, అలాగేఅనేక కుటుంబాలు రోడ్డు పాలు అవుతున్నాయని అన్నారు. డ్రైవింగ్ చేసే వాళ్ళు ఎప్పుడు కూడా తమ కోసం కుటుంబ సభ్యులు ఎదురుచూస్తున్నారనే విషయాన్ని గమనంలో పెట్టుకోవాలని ఆయన అన్నారు. అలాగే వాహనం నడిపేటప్పుడు ట్రాఫిక్ రూల్స్ ను తప్పకుండా పాటించాలని, అలా పాటించినప్పుడే ప్రమాదాలను నివారించచ్చని ఆయన అన్నారు. ఎక్కడపడితే అక్కడ వాహనాలు ఆపకూడదని అన్నారు, అలాగే వాహనాల ఇన్సూరెన్స్లు ఇన్ టైం లో పూర్తి చేయాలని అన్నారు, ఇన్సూరెన్స్ గాని ఇతర ఫిట్నెస్ గాని అన్ని ఇన్ టైం లో చేయించుకుంటేనే అందరికీ మంచిధి అని ఆయన అన్నారు. సీఐటీయూ రాష్ట్ర కమిటీ సభ్యుడు కే రాజయ్య మాట్లాడుతూ ట్రాన్స్పోర్ట్ కార్మికులకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని అన్నారు. రెండు ప్రభుత్వాలు ట్రాన్స్పోర్ట్ కార్మికుల పట్ల నిర్లక్ష్యం వహిస్తున్నాయని ఆయన అన్నారు, వెల్ ఫేర్ బోర్డు లేకపోవడం ద్వారా ప్రమాదాలు జరిగిన రవాణా రంగ కార్మికులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, కుటుంబ పోషణ ఇబ్బంది అవుతుందని ఆయన అన్నారు. ఈఎస్ఐ,పిఎఫ్, పెన్షన్, ప్రమాద బీమా ఇటువంటి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చూడాలని అన్నారు. దేశ ఉత్పత్తిలో రవణ రంగం చాలా కీలకమైంది అని ఆయన అన్నారు. పార్కింగ్ స్థలల సమస్య లేకుండా చూడాలని అన్నారు. ఈ సమావేశంలో సిఐటి నాయకులు వాయిదాలి పాండురంగారెడ్డి నాగేశ్వరరావు డీసెంట్ డ్రైవర్ల యూనియన్ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి జనరల్ సెక్రెటరీ కృష్ణ తదితరులు మాట్లాడారు వీరందరూ మాట్లాడుతూ ఐక్యంగా ఉంటే ఏదైనా సాధించవచ్చని అన్నారు సంఘం ద్వారానే సమస్యలు పరిష్కారం అవుతాయని అన్నారు అందరూ ఐక్యంగా ఉండి సమస్యలపై పోరాడి హక్కులు సాధించుకోవాలని అన్నారు. అనంతరం యూనియన్ గుర్తింపు కార్డులను సీఐ ప్రవీణ్ రెడ్డి డ్రైవర్లకు అందజేయడం జరిగినది. ఈ సమావేశంలో ఎస్సై ఆసిఫ్, మరియు డిసిఎం యూనియన్ నాయకులు ఋషి, అతిక్, జనార్దన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**జెండా ఆవిష్కరణ...**

అంతకుముందు యూనియన్ జెండాను సిఐటియు సీనియర్ నాయకులు ఎండి వాజితల్లి గారు ఆవిష్కరించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐక్యత మహాబలమని ఆయన అన్నారు సంఘం ఉంటేనే ఏదైనా పరిష్కారం అవుతుందని అందరూ సంఘాలు పెట్టుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు కార్మికులందరూ సంఘటిత ఉండాలని కోరారు...

# చౌకబారు రాజకీయం!

**(మొదటి పేజీ తరువాయి)**

అక్కడ జరిగిన కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో మెదక్ ఎంపీ రఘునందన్‌రావు ఒక నూలు దండను మంత్రి సురేఖ మెడలో వేశారు. కొందరు ఈ ఫోటోను పెట్టి అసభ్య భావంతో ట్రోలింగ్ చేశారు. దీనిపై కొండా సురేఖ ఆవేదన వ్యక్తం చేశారు. సురేఖపై ట్రోలింగ్‌కు నిరసనగా కొందరు కాంగ్రెస్ కార్యకర్తలు, చేనేత కార్మికులు తెలంగాణ భవన్ వద్ద ఆందోళన వ్యక్తం చేశారు. బుధవారం మీడియాతో కేటీఆర్ చిట్‌చాట్ చేస్తూ కొండా సురేఖను విమర్శించారు. తనను ట్రోల్ చేశారంటూ సురేఖ దొంగ ఏడుపులు ఏడుస్తున్నారని వ్యాఖ్యానించారు. అనంతరం కొండా సురేఖ తీవ్రంగా స్పందిస్తూ వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు.

**అక్కినేని కుటుంబాన్ని ప్రస్తావిస్తూ..**

గాంధీ జయంతి సందర్భంగా మహాత్ముడికి నివాళులర్పించిన అనంతరం బాపూఘాట్ వద్ద, గాంధీభవన్‌లో మీడియాతో మాట్లాడుతూ కేటీఆర్‌పై విరుచుకుపడ్డారు. తన వ్యక్తిత్వాన్ని హత్య చేయాలని బీఆర్ఎస్ నేతలు చూస్తున్నారని.. అలాంటప్పుడు తాను దొంగ ఏడుపులు ఎందుకు ఏడుస్తానని ప్రశ్నించారు. సినీ నటి సమంత, నాగార్జున కుమారుడు నాగచైతన్య విడిపోవడానికి కేటీఆరే కారణమని.. ఆయన చాలా మంది హీరోయిన్లను బెదిరించి లొంగదీసుకునే ప్రయత్నం చేశారని వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. "నాగచైతన్య, సమంత విడిపోవడానికి కారణం కేటీఆరే.

చాలా మంది హీరోయిన్లు సినిమా ఫీల్డ్ నుంచి తప్పుకుని త్వరగా పెళ్లిళ్లు చేసుకోవడానికి కారణం కూడా కేటీఆరే. ఆయన డ్రగ్స్‌కు అలవాటు పడి, వాళ్లకూ డ్రగ్స్ అలవాటు చేశారు. వాళ్ల జీవితాలతో ఆడుకునేలా బ్లాక్‌మెయిల్ చేసి ఇబ్బందులు పెట్టారు. వాళ్లను డ్రగ్స్ కేసులో ఇరికించి ఆయన తప్పుకున్నారు. వాళ్ల ఫోన్లు ట్యాప్ చేసి, రహస్యంగా మాట్లాడుకున్న విషయాలను రికార్డు చేసి వాళ్లకు వినిపించేవారు. ఆ రికార్డులను అడ్డుపెట్టుకుని బెదిరించేవారు" అని కొండా సురేఖ ఆరోపించారు. నిజానికి పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా కేటీఆర్ తనను ట్రోల్ చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని, కానీ అలా ఎందుకు చేయలేదని ప్రశ్నించారు. హైదరాబాద్ మేయర్ గద్వాల విజయలక్ష్మి గురించి, మంత్రి సీతక్క గురించి కూడా గతంలో ఇలాంటి పోస్టులే పెట్టారని.. ఇప్పుడు తనపై పెడుతున్నారని మండిపడ్డారు. తనపై ట్రోలింగ్ చేసినవారు, వారి వెనుక ఉండి నడిపిస్తున్న వారిపై కేసులు పెడుతున్నామని చెప్పారు.

**కాంగ్రెస్ వర్సెస్ బీఆర్ఎస్..**

కొండా సురేఖపై ట్రోలింగ్, ఆమె చేసిన వ్యాఖ్యల వ్యవహారం బీఆర్ఎస్, కాంగ్రెస్ నేతల మధ్య మాటల మంటలు రేపుతోంది. మెదక్ ఘటనపై సోషల్ మీడియాలో బీఆర్ఎస్ అనుయాయులు చేసిన ట్రోల్స్‌పై కొండా సురేఖ, ఇతర కాంగ్రెస్ నేతలు తీవ్రంగా మండిపడ్డారు. దీనిపై కేటీఆర్ స్పందిస్తూ.. తప్పుడు వ్యాఖ్యలు చేస్తున్న మంత్రుల నోర్లు ఫినాయిల్‌తో కడుక్కోవాలని వ్యాఖ్యానించారు. మరో మంత్రి సీతక్క తిరిగి కేటీఆర్ నోరే యాసిడ్‌తో కడుక్కోవాలని విమర్శించారు.

కొండా సురేఖతో పెట్టుకోవడం అంత సులువు కాదని, కేటీఆర్ రెచ్చగొట్టి మరీ ఆమెతో తన్నించుకుంటున్నారని మాజీ ఎమ్మెల్యే టి.జగ్గారెడ్డి వ్యాఖ్యానించారు. కేటీఆర్ మహిళా మంత్రుల పట్ల అనుచితంగా ప్రవర్తిస్తున్నారంటూ మహిళా కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షురాలు సునీతారావు విమర్శలు గుప్పించారు. మరోవైపు కేటీఆర్‌ను ఉద్దేశించి మంత్రి సురేఖ చేసిన వ్యాఖ్యలపై.. బీఆర్ఎస్ మహిళా నేతలు తీవ్రంగా మండిపడ్డారు.

కొండా సురేఖ నోటి దురుసు గురించి అందరికీ తెలుసని, ఇంకోసారి మాట్లాడితే కోర్టుకు ఈడుస్తామంటూ మాజీ మంత్రి సత్యవతి రాథోడ్, మాజీ ఎంపీ మాలోతు కవిత, నేత తుల ఉమ హెచ్చరించారు. మహిళా మంత్రులను శిఖండులుగా పెట్టుకుని సీఎం రేవంత్‌రెడ్డి డైవర్షన్ రాజకీయాలు చేస్తున్నారని విమర్శించారు.

## సురేఖ వ్యాఖ్యలపై సర్వత్రా ఆగ్రహం

**(మొదటి పేజీ తరువాయి)**

కేటీఆర్‌కు మంత్రి కొండా సురేఖ భేషరతుగా క్షమాపణ చెప్పాలని మాజీ మంత్రి హరీశ్‌రావు డిమాండ్ చేశారు. ఆమె వ్యాఖ్యలను ఎక్స్‌వేదిగా ఖండించారు. 'వారి వద్ద సరైన సమాధానం లేనప్పుడే వ్యక్తిగత దూషణలకు దిగుతారు' అనే మార్గరెట్ థాచర్ చేసిన వ్యాఖ్యలను ఈ సందర్భంగా కోట్ చేశారు. రాష్ట్రమంత్రిగా బాధ్యతాయుతమైన పదవిలో ఉండి ఓ ప్రముఖ నటి వ్యక్తిగత జీవితాన్ని ఇలా బజారుకీడ్చేలా మాట్లాడితే ఎలా? అని మంత్రి కొండా సురేఖను ప్రొఫెసర్ ఘంటా చక్రపాణి ఎక్స్ వేదికగా ప్రశ్నించారు. 'ఆ సంగతి ఎవరు చెప్పారు? వాళ్ల విడాకుల పత్రంలో ఆ వివరాలున్నాయా?' అని ప్రశ్నించారు. 'ఎవరో ముక్కూముఖం తెలియని వాళ్లు ఏదో రాశారని బాధపడ్డారు. ఆ బాధ సహజమే. కానీ, సాటి మహిళలను మీరే గౌరవించనప్పుడు అదే గౌరవాన్ని ఆశించటం అత్యాశే కదా!' అని పేర్కొన్నారు. ఎవరో గిట్టని వాళ్లు కాదు స్వయంగా కాంగ్రెస్ వాళ్లే ప్రచారం చేయటం ఆశ్చర్యంగా ఉన్నదని, మహిళల శీలహననం ఎవరు చేసినా తప్పేనని స్పష్టంచేశారు. 'అధికార బాధ్యతల్లో ఉండి ఆదర్శంగా ఉండాల్సిన వాళ్లు ఏది మాట్లాడినా ఎదురు మాట్లాడవద్దు అంటే కుదరదు' అని తేల్చిచెప్పారు.ఆ వ్యాఖ్యలను ఉపసంహరించుకోవాలి: దేవీప్రసాద్, రాష్ట్ర కార్పొరేషన్ మాజీ చైర్మన్ కేటీఆర్‌పై కొండా సురేఖ చేసిన వ్యాఖ్యలను వెంటనే ఉపసంహరించుకొని మహిళా సమాజానికి భేషరతుగా క్షమాపణ చెప్పాలి. సినీ రంగంలో ఉన్న మహిళా నటులపై మంత్రి కొండా సురేఖ చేసిన ఆరోపణలపై సినీరంగ పెద్దలు స్పందించాలి.

# చెత్తపన్ను రద్దు

స్వచ్ఛత, పరిసరాల శుభ్రతపై అప్పట్లోనే ప్రజల్లో చైతన్యం తీసుకొచ్చేందుకు మహాత్మాగాంధీ కృషి చేశారని తెలిపారు. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో రాష్ట్రవ్యాప్తంగా 85 లక్షల టన్నుల చెత్త పేరుకుపోయిందన్నారు. దాన్ని శుభ్రం చేయాలంటే రెండేళ్లు పడుతుందని తెలిపారు. "గత ప్రభుత్వం చెత్తను ఎత్తకుండానే చెత్తపన్ను వేసింది. ఎవరైనా ప్రశ్నిస్తే చెత్తను తీసుకొచ్చి షాపుల ముందు పడేశారు. చెత్తపన్నును రద్దుచేస్తూ కేబినెట్‌లో తీర్మానం చేస్తాం. చెత్త ద్వారా విద్యుత్తు ఉత్పత్తి చేసే యూనిట్లను గతంలో టీడీపీ ప్రభుత్వంలోనే ప్రారంభించాం. ఇప్పుడు అవి కేవలం గుంటూరు, విశాఖపట్నంలో మాత్రమే ఈ ఫ్యాక్టరీలు పనిచేస్తున్నాయి. మిగిలిన అన్నిచోట్లా గత ఐదేళ్లలో నిలిపివేశారు" అని చంద్రబాబు పేర్కొన్నారు. 2029నాటికి స్వచ్ఛ ఏపీ సాధించే సంకల్పంతో కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని, ఇందులో రాజీపడేది లేదన్నారు. గత పాలకుల పాపాలు నేడు రాష్ట్ర ప్రజల పాలిట శాపాలుగా మారాయని, దీంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. రామతీర్థంలో రాముడి విగ్రహం తల తొలగిస్తే గత ప్రభుత్వ హయాంలో విచారణ చేయలేదని, కనకదుర్గమ్మ అమ్మవారి గుడిలో వెండి సింహాలు మాయమైతే దోషులను పట్టుకోనేలేదని చంద్రబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. అనంతపురం, తూర్పుగోదావరి జిల్లాల్లో రథాలు తగలబెట్టేశారని, నేరస్థుడు రాజకీయ ముసుగు వేసుకుంటే ఇలాంటి పరిణామాలే చోటుచేసుకుంటాయని చెప్పారు. ఇకపై వారి ఆటలు కట్టిస్తామని, ఏ చిన్న సంఘటన జరిగినా దోషులను ఇట్టే గుర్తిస్తామని, కూటమి ప్రభుత్వంలో ఎవరైనా తోక తిప్పితే కట్ చేస్తానని హెచ్చరించారు. కృష్ణానదికి గతంలో ఎన్నడూలేని విధంగా 11.43 లక్షల క్యూసెక్కుల వరద వచ్చిందన్నారు. బుడమేరు గట్లు తెగటంతో విజయవాడ మునిగిపోయిందని, ఆపదలో ఉన్న ప్రజలను ఆదుకునేందుకు యుద్ధమే చేశానన్నారు. మచిలీపట్నంతో పాటు వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన పారిశుధ్య కార్మికులు నడుంలోతు నీటిలోనూ కష్టపడి పనిచేశారని గుర్తుచేశారు.

## హైడ్రా పేరిట వసూళ్లు నిరూపిస్తే మూసీలో దూకుతా: మహేశ్‌గౌడ్

దూకుతానని, లేదంటే కేటీఆర్ దూకాలని ఆయన సవాల్ చేశారు. బుధవారం గాంధీభవన్‌లో మంత్రులు కొండా సురేఖ, పొన్నం ప్రభాకర్‌లతో కలసి ఆయన విలేకరులతో ఇష్టాగోష్టిగా మాట్లాడుతూ.. గత పదేళ్లలో బీఆర్ఎస్ నేతలు యథేచ్ఛగా కబ్జాలు చేశారని, అందుకే హైడ్రా అనగానే భయాందోళనలకు గురవుతున్నారని వ్యా ఖ్యానించారు. చెట్లు, లిక్కర్, ఇరిగేషన్ పేరు మీద దోచుకుని రా ష్ట్రాన్ని లూటీ చేశారని, ఇప్పుడు ఆ సొమ్ముతో సోషల్‌మీడియాలో ఇష్టమొచ్చినట్టు మాట్లాడిస్తున్నారని ధ్వజమెత్తారు. మూసీ చుట్టూ ఉన్న ఒక్క ఇల్లును కూడా ఇప్పటివరకు తొలగించలేదని, ఒకవేళ తొలగించాల్సి వచ్చినా చట్టబద్ధంగా నష్టపరిహారాన్ని ప్రభుత్వం చెల్లిస్తుందని చెప్పారు. అసలు మూసీ సుందరీకరణ ప్రాజెక్టుకు, హైడ్రాకు సంబంధం లేని, డీపీఆర్ తయారు కాకుండానే మూసీ అభివృద్ధికి ఎంత ఖర్చవుతుందో ఎలా చెప్తామని ప్రశ్నించారు. మూసీ సుందరీకరణకు సమయం పడుతుందని ఆయన పేర్కొన్నారు. మంత్రి కొండా సురేఖ గురించి అసభ్యంగా ట్రోల్ చేసిన విషయంలో బావకు ఉన్న సోయి బావమరిదికి లేదని, అందుకే కేటీఆర్ ట్రోల్స్‌ని ఖండించలేదని అభిప్రాయపడ్డారు.

# ప్రపంచయుద్ధం దిశగా పశ్చిమాసియా ఘర్షణలు!

అటు ఉక్రెయిన్‌పై రష్యా యుద్ధం రెండేళ్లు దాటినా ఆగే సూచనలు కన్పించడం లేదు. ఇటు గాజాపై ఇజ్రాయెల్ తెరతీసిన దాడులకు ఏడాది నిండనుంది. అవీ ఇప్పట్లో ఆగే సూచనల్లేవు. ఇరాక్, యెమన్, సిరియాల్లోని ఉగ్రవాద సంస్థలు ఇప్పటికే పాలస్తీనాకు దన్నుగా ఇజ్రాయెల్‌పై అడపాదడపా దాడులకు దిగుతూనే ఉన్నాయి. తద్వారా ఆయా దేశాలను కూడా ఇజ్రాయెల్‌తో యుద్ధం దిశగా లాగుతున్నాయి. వీటికి తోడు లెబనాన్‌ను వైమానిక దాడులతో వణికించి హెజ్‌'ల్లా అగ్రనేతలను వరుసబెట్టి మట్టుపెట్టిన ఇజ్రాయెల్ తాజా భూతల దాడులకు కూడా దిగింది. ఆ వెంటనే ఇజ్రాయెల్‌పై ఇరాన్ దాడులతో పరిస్థితి పెనం నుంచి పొయ్యిలోకి చందంగా మారింది. తమపై క్షిపణి దాడులకు మర్చిపోలేని రీతిలో బదులిస్తామని ఇజ్రాయెల్ ఇప్పటికే హెచ్చరించింది. ఆ ప్రతీకార దాడులు బహుశా కనీవినీ ఎరగనంత తీవ్రంగా ఉండవచ్చని భావిస్తున్నారు. ముఖ్యంగా ఇరాన్ అణు కేంద్రాలను నేలమట్టం చేయడానికి దీన్ని అందివచ్చిన అవకాశంగా ఇజ్రాయెల్ భావిస్తోంది. అదే జరిగితే ఇరాన్, పశ్చిమాసియాలోని దాని మిత్ర దేశాలు మరింత తీవ్రంగా ప్రతిస్పందించే ఆస్కారముంది. మొత్తమ్మీద పశ్చిమాసియా యుద్ధక్షేత్రంగా మారిపోయింది. "అక్కడి పరిస్థితి మందుపాతరను తలపిస్తోంది. ఇప్పుడు తేలాల్సింది దానిపై ముందుగా ఎవరు కాలేస్తారన్నదే!" అని అంతర్జాతీయ రక్షణ నిపుణులు అంటున్నారు. తారస్థాయికి చేరుతున్న ఈ ఉద్రిక్తతలు మూడో ప్రపంచ యుద్ధానికి దారితీస్తే ఆశ్చర్యం లేదన్న భావన సర్వత్రా వ్యక్తమవుతోంది. తమపై ప్రతిదాడులకు దిగితే మరింతగా విరుచుకుపడతామన్న ఇరాన్ హెచ్చరికలను ఇజ్రాయెల్ ఖాతరు చేసే అవకాశాలు లేనట్టే. క్షిపణి దాడులకు భారీ స్థాయి ప్రతీకారానికి రంగం సిద్ధం చేసుకుంటోంది. అందుకు మిత్రదేశం అమెరికాతో పాటు నాటో కూటమి కూడా దన్నుగా నిలవడం ఖాయమే.

# హరియాణాలో ఎన్నికల కుస్తీ!

ఈ ప్రశ్నలకు 'ఔను' అనే అంటున్నాయి రాజకీయ వర్గాలు! దైనిక్ భాస్కర్ వంటి హిందీ పత్రికలతోపాటు వివిధ సంస్థలు నిర్వహించిన సర్వేల్లో హరియాణాలో బీజేపీ ఎంత బలంగా పోరాడినా 15-20 సీట్లు దక్కకపోవచ్చునని అంచనా వేస్తున్నాయి. బీజేపీ గట్టి పోటీ ఇస్తోందని చెబుతున్న వారే.. ఆ పార్టీ తప్పనిసరిగా గెలిచే స్థానాలు ఏమిటని అడిగితే కచ్చితంగా చెప్పలేకపోవడం కనిపిస్తోంది. నిజానికి, ఈ ప్రజా వ్యతిరేకతను గమనించే కేంద్ర నాయకత్వం ఆరు నెలల కిందట ముఖ్యమంత్రిని మార్చింది. ఎన్నికల సందర్భంగా సగానికిపైగా సిటింగ్ అభ్యర్థులనూ మార్చేసింది. అయినా, సత్ఫలితాలు రావడం లేదని బీజేపీ నేతలే వాపోతున్నారు. ఈ నేపథ్యంలో, ఓట్ల చీలికపై ఆ పార్టీ ఆశలు పెట్టుకుందని రాజకీయ వర్గాలు విశ్లేషిస్తున్నాయి. ఇక్కడ ఇండి కూటమిలో భాగంగా కాంగ్రెసతో పొత్తును తిరస్కరించి ఆమ్ ఆద్మీ పార్టీ ఒంటరిగా పోటీ చేస్తోంది. అలాగే, ఐఎన్ఎల్‌డీ-బీఎస్పీ కూటమి, జననాయక్ జనతా పార్టీ- ఆజాద్ సమాజ్ పార్టీ కూటమి సొంతంగా బరిలోకి సొంతంగా బరిలోకి దిగాయి. ఆయా పార్టీలు, కూటములు కాంగ్రెస్ ఓట్లను చీల్చడంపైనే బీజేపీ ఇప్పుడు ఆశలు పెట్టుకుందని రాజకీయ వర్గాలు భావిస్తున్నాయి. ఒకవేళ, త్రిశంకు అసెంబ్లీ ఏర్పడితే చిన్న పార్టీలు, స్వతంత్రులు కింగ్ మేకర్ పాత్ర పోషించే అవకాశం ఉందని, కేంద్రంలో అధికారంలో ఉండడంతో ఆ పరిణామం తమకు అనుకూలించే అవకాశం ఉందని బీజేపీ నాయకులు విశ్లేషిస్తున్నారు. అయితే, కాంగ్రెస్ వాదన ఇందుకు భిన్నంగా ఉంది. హరియాణాలో ముక్కోణపు పోటీ జరిగే అవకాశాలు ప్రతిసారీ తగ్గిపోతున్నాయని, ప్రజలు తమ ఓటును వృథా చేయడం లేదని కాంగ్రెస్ వర్గాలు వివరిస్తున్నాయి. 2014 ఎన్నికల్లో ముక్కోణపు పోటీ 49 స్థానాల్లో జరిగితే.. 2019 ఎన్నికలకు వచ్చేసరికి వాటి సంఖ్య 28 స్థానాలకు తగ్గిపోయిందని, ఈసారి వాటి సంఖ్య పదిలోపే ఉండవచ్చని విశ్లేషిస్తున్నాయి. హరియాణాలో దేవీలాల్ వారసుల పట్టు రోజురోజుకూ తగ్గిపోవడం కూడా పోటీ ప్రధానంగా కాంగ్రెస్, బీజేపీ మధ్యే పరిమితం కావడానికి కారణమని విశ్లేషిస్తున్నాయి. దేవీలాల్ వారసత్వ పార్టీలైన జననాయక్ జనతా పార్టీ (జేజేపీ), ఐఎన్ఎల్‌డీ రెండింటికీ కలిపి గత లోక్‌సభ ఎన్నికల్లో వచ్చిన ఓట్లు 2.61 శాతం మాత్రమే. అదే సమయంలో, గత అసెంబ్లీ ఎన్నికల్లో జేజేపీ పది సీట్లలో విజయం సాధించింది. బీజేపీకి మెజారిటీ రాకపోవడంతో జేజేపీ మద్దతుతో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది. అయితే, సాగు చట్టాలను చేసిన బీజేపీకి మద్దతు ఇవ్వడంతో జేజేపీపై ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. దాంతో, లోక్‌సభ ఎన్నికల్లో ఆ పార్టీకి గట్టి ఎదురు దెబ్బ తగిలింది. ఇటు జేజేపీ మాత్రమే కాకుండా అటు ఐఎన్ఎల్‌డీ కూడా అన్ని సీట్లలో చిత్తుచిత్తుగా ఓడిపోయాయి.

# పవన్ దీక్ష విరమణ

**(మొదటి పేజీ తరువాయి)**

ఆ తర్వాత వారితో కలిసి ధ్వజస్తంభానికి మొక్కుకుని బంగారువాకిలికి చేరుకున్నారు. తనతో పాటు తీసుకువచ్చిన 'వారాహి డిక్లరేషన్' పుస్తకాన్ని శ్రీవారి పాదాల వద్ద ఉంచి దర్శించుకున్నారు. ప్రదక్షిణంగా రంగనాయక మండపానికి చేరుకోగా వేదపండితులు శేషవస్త్రం కప్పి ఆశీర్వచనం చేశారు. తర్వాత టీటీడీ అదనపు ఈవో శ్రీవారి లడ్డూప్రసాదాలు అందజేశారు. ఆలయం వెలుపలకు వచ్చాక పవన్‌కల్యాణ్ తన చేతిలోని వారాహి డిక్లరేషన్ పుస్తకాన్ని మీడియాకు చూపారు. అక్కడ నుంచి నేరుగా మాతృశ్రీ తరిగొండ వెంగమాంబ అన్నప్రసాద భవనానికి చేరుకున్నారు. భక్తులకు అన్నప్రసాదాలు వడ్డిస్తున్న తీరును పరిశీలించారు. భక్తులతో కలిసి అన్నప్రసాదాలు స్వీకరించారు. అన్నప్రసాదాల తయారీ, రోజు ఎంతమంది వస్తున్నారు, ఇటీవల చేపట్టిన మార్పులను టీటీడీ ఉన్నతాధికారులు పవన్‌కు వివరించారు. శ్రీవారి సేవకులకు, భక్తులకు పవన్ నమస్కరిస్తూ ఆప్యాయంగా పలకరించారు. తిరిగి అతిథి గృహానికి చేరుకున్న ఆయన చాలా వరకు ఏకాంతంగానే గడిపారు. గురువారం ఉదయం జపాలి ఆంజనేయస్వామిని దర్శించుకోనున్నారు. సనాతన ధర్మ పరిరక్షణ కోసమే వారాహి యాత్ర చేపడుతున్నట్టు పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు. బుధవారం రాత్రి ఈ మేరకు ఆయన ఎక్స్‌లో పోస్టు చేశారు. 'సుమారు 14 నెలల క్రితం వారాహి మొదటిసారి రోడ్డుపైకి వచ్చినపుడు అది కేవలం ఉద్యమం మాత్రమే కాదు దానికంటే మించిన కార్యక్రమం. కార్యాచరణకు పిలుపు. వైసీపీ నిరంకుశ పాలనలో ఏపీ నలిగిపోతున్న ఆ సమయంలో వారాహి శక్తికి సంకేతంగా మారింది. ఇపుడు వారాహి చాలా పెద్ద లక్ష్యం కోసం తిరిగి వచ్చింది. సనాతన ధర్మ రక్ష బోర్డుకు జీవం పోయాలనుకునే లక్షలాది మంది స్వరాన్ని ప్రతిధ్వనించడమే దాని లక్ష్యం. మన ప్రాచీన సాంప్రదాయాలు, విలువలను పరిరక్షించడానికి సంబంధించింది.

# అనర్హులకు డబుల్ బెడ్ రూమ్‌లా..?




**మంత్రి ఇలాకాలో .. ఆందోల్ రెవెన్యూ అధికారి మాయాజాల లీలలు..?**

**న్యాయస్థానంలో స్టే ఆర్డర్ ఉన్న..**

**గత అందోల్ ఎమ్మెల్యే పిఏగా పనిచేసిన వ్యక్తికి డబుల్ బెడ్ రూమ్ ఎలా కేటాయింపు?**

**మంత్రి ఇలాఖాలో డబుల్ బెడ్ రూమ్ మాయా జాలం .?**

**దొంగలకు సద్ది కట్టే అధికారులపై చర్యలు తీసుకోవాలని స్థానికుల డిమాండ్.**




**సంగారెడ్డి జిల్లా ఆందోల్ నియోజకవర్గంలోని పేదలకు చెందాల్సిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు అనర్హులకు కేటాయించడం పలు విమర్శలకు తావిస్తున్నాయి. వివరాల్లోకి వెళ్తే..ఆందోల్ నియోజకవర్గంలో మొత్తం 700 డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు మంజురయ్యాయి. వాటిలో నుండి కొన్ని మిగతా మండలాలకు అప్పటి మాజీ బిఆర్ఎస్ ఎమ్మెల్యే కేటాయించగా ఆందోల్ జోగిపేట మున్సిపల్ పరిధికి సంబంధించి 576 ఇండ్లు కేటాయించారు. ఈ రెండు పడకల గదిలో కోసం దరఖాస్తులు స్వీకరించారు.**




**సంగారెడ్డి బ్యూరో, అక్టోబర్ 2:(డైలీ రిపోర్ట్):** సంగారెడ్డి జిల్లా ఆందోల్ నియోజకవర్గంలోని పేదలకు చెందాల్సిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు అనర్హులకు కేటాయించడం పలు విమర్శలకు తావిస్తున్నాయి. వివరాల్లోకి వెళ్తే..ఆందోల్ నియోజకవర్గంలో మొత్తం 700 డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు మంజురయ్యాయి. వాటిలో నుండి కొన్ని మిగతా మండలాలకు అప్పటి మాజీ బిఆర్ఎస్ ఎమ్మెల్యే కేటాయించగా ఆందోల్ జోగిపేట మున్సిపల్ పరిధికి సంబంధించి 576 ఇండ్లు కేటాయించారు. ఈ రెండు పడకల గదిలో కోసం దరఖాస్తులు స్వీకరించారు. దాదాపు 1800 కు పైగా దరఖాస్తులు వాటిలో నుండి ఏరువేత ప్రక్రియ చేసి 576 మందిని అర్హులుగా 22 అక్టోబర్ 2022 సంవత్సరంలో సంగుపేట వద్ద గల లక్ష్మీ నరసింహ ఫంక్షన్ హాల్ లో అప్పటి ఇంచార్జ్ ఆర్డిఓ అంబదాసు రాజేశ్వర్ ఆధ్వర్యంలో రెవెన్యూ అధికారులు లాటరీ పద్ధతి ద్వారా లబ్ధిదారులను ఎంపిక చేసి పట్టాలను అందజేశారు. డ్రా తీస్తున్న సమయంలో ప్రజా ప్రతినిధుల నుండి హైకోర్టును ఆశ్రయించిన వారి నుండి తీవ్ర నిరసన వ్యక్తం అయింది. వెంటనే ముందుగా న్యాయస్థానానికి ఆశ్రయించిన 28 మంది లబ్ధిదారులకు ముందుగా వారి పేర్లను తీస్తూ పట్టాలను వారికి అందజేశారు. అనంతరం డ్రా పద్ధతి సాఫీగా సాగింది. ఈ ప్రక్రియలో 516 లబ్ధిదారులకు ఇండ్ల పట్టాలను పంపిణీ చేశారు.అర్హులైన పేర్లు డ్రా బాక్స్ లో వందకు పైగా చీటీలు మిగిలిపోయాయి. జోగిపేట గ్రామపంచాయతీ 252, ఆందోల్ గ్రామపంచాయతీ వడ్డెర కాలనీ కి 216, ఆందోల్ గూడెం కి 108 ఇండ్లను లక్కీ డ్రా లో 516 మందిని ఎంపిక చేసిన అనంతరం ఇంకా 60 ఇల్లు మిగిలి ఉన్నాయి. డ్రా ప్రక్రియ అవగానే కొంత గందరగోళ పరిస్థితి ఏర్పడింది.నిజమైన అర్హుల పేర్లు రాలేవని, అన్ని ఉన్న వాళ్ల పేర్లు పలకడం పట్ల ఆగ్రహానికి గురైన నిరుపేదలు ప్రధాన రహదారిపై బైఠాయించి కొంత నిరసన వ్యక్తం చేశారు. దీంతో ఈ రెండు పడకల గదులకు సంబంధించి అన్యాయం జరిగిన అర్హులు మరోసారి హైకోర్టును ఆశ్రయించారు. హైకోర్టును ఆశ్రయించడంతో రెండు పడకల గదులపై 2023 లో ఇంజక్షన్ ఆర్డర్ ఉత్తర్వులు జారీచేసింది.ఆందోల్ గుడెంలోని డబుల్ బెడ్ రూమ్ లకు సంబంధించిన జాబితా, గత ప్రభుత్వం పాలకులు వారికి అనుకూలంగా ఉన్న వారికి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను పంపిణి చేసి నట్లు అనర్హులకు పార్టీ నాయకులకు ఎమ్మెల్యేల చేతి వాటంతో డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను పంపిణి చేసారన్న గుసగుసలు వినిపిస్తున్నాయి. మాజీ ఎమ్మెల్యే ఆందోల్ గూడెంలో ఇవ్వాల్సిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను స్వయాన వారి కింద పనిచేసిన అనుచరులకు పంపిణి చేయడంలో స్థానిక ఎమ్మార్వో సాగర్ మధుకర్ చేతివాటం ఉందని స్థానికులు ఆరోపిస్తున్నారు. డ్రా అనంతరం అధికారులు విడుదల చేసిన జాబితాలో కొన్ని వింతలు చోటు అది ఎవరికి కనిపించదు అనుకున్నారో ఏమో ..రెవెన్యూ నిబంధనలు ప్రకారం డ్రాలో వెళ్లిన వారికి మాత్రమే అర్హులు.. అలా కాకుండా నిబంధనలు ఉల్లంఘించి జాబితాలో పలానా కొన్ని బ్లాక్లు ప్లాట్ నెంబర్లు ఖాళీగా ఉన్న వాటిని వారి ఇష్టానుసారంగా పట్టపగలే పట్టాలను అనధికారికంగా ఇంటికి పంపించారని ఆరోపణలు సైతం ఉన్నాయి.అయితే ఆందోల్ గూడెంలోని ఈ -బ్లాక్ మూడవ అంతస్తులో 9 వ నెంబర్ డబుల్ బెడ్ రూమ్ ను హన్మకొండ జిల్లాకు చెందిన మల్లంపల్లి గ్రామానికి చెందినవారు నివసించడం గమనార్హం.గత నెల కింద కలెక్టర్ వల్లూరు క్రాంతి ఆకస్మిక పర్యటనలో అవకతవకల పై తహసిల్దార్ నజీం ఖాన్ ను సస్పెండ్ చేసారు. డిప్యూటీ ఇంచ్చార్గ్ గా సాగర్ మధుకర్ రెడ్డి కి బాద్యతలు అప్పగించారు. ఈ రెండు పడకల గదుల లో ఏక్ నిరంజన్ అంత ప్రస్తుత ఇంచార్జ్ తాసిల్దారే.. అని చెప్పుకోక తప్పదు.! అయితే ఈ -9 బ్లాక్ లో ఉన్న పొన్నం సుప్రియ, భర్త పొన్నం సమర క్రాంతి పేరుతో ఈ బ్లాక్ లో 9 నెంబర్ నివసించడం పలు అనుమానాలకు తావిస్తోంది.అధికారి ఒకే ఊరు, లబ్ది దారుడు ఒకే ఊరు కావడం విశేషం..కొందరు బిఆర్ఎస్ హయాం నుండి కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు. పేరుకే కాంగ్రెస్ కాని పూర్తి స్థాయి పని చేసేది బిఆర్ఎస్ కు, వీరందరూ కూడా సొంత లబ్ది కోసమే కాంగ్రెస్ పార్టీలో బిఆర్ఎస్ కోవర్ట్ లుగా పనిచేస్తుండడం విడ్డూరం.. ఈ డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను స్థానిక పేద ప్రజలకు ఇవ్వకుండా నియోజకవర్గంలోని ఇతర మండలాల వారు డబుల్ బెడ్ రూమ్ ల లబ్దిదారులుగా ఉన్నారు.ఆందోల్ గూడెంలో ఈ-9 ఫ్లాట్ జాబితాలో ఖాళీ కానీ ప్రస్తుతం ఇన్చార్జి తహసిల్దారుగా కొనసాగుతున్న సాగర్ మధుకర్ రెడ్డి అనుకుంటే లేనిది ఏమీ ఉండదు..! అన్ని క్షణాల్లో జరిగిపోతాయి.గత బిఆర్ఎస్ ప్రభుత్వ ఆందోల్ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ కి రెండో పిఏగా పనిచేయడానికి హనుమకొండ జిల్లా మల్లంపల్లి నుండి 2023లో జోగిపేట కి వచ్చి ఒక పిఏ తో పాటు ఇన్ ఫార్మర్ గా పనులు చేశారు. ఈయనతో ప్రస్తుత ఇంచార్జ్ తహసిల్దార్ అప్పట్లో డిప్యూటీ తహసిల్దార్ గా ఉన్న ఆయన ఈయన మధ్య సన్నిహిత్యం బాగా కుదిరింది. అంతే వారికి నివాసం సర్టిఫికెట్, ఓటర్ కార్డులు మార్చేసి ఆరు నెలల్లోనే జోగిపేట వాస్తవ్యులుగా మార్చేశారు. రెండు పడకల గదిని అప్పజెప్పారని వాదన ఉంది.మరి వీరికి రేషన్ కార్డు మరోచోట ఉండడం విశేషం. 2023 డిసెంబర్ అనంతరం నూతనంగా ఏర్పడిన రేవంత్ కాంగ్రెస్ ప్రభుత్వం గరీబోళ్లకు న్యాయం చేయాలని నిర్ణయం తీసుకుంది.తెలంగాణ రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ సొంత ఇలాకా ఆందోల్ జోగిపేట మున్సిపల్ పరిధిలోని రెండు పడకల గదులలో జరిగిన అవకతవకల పట్ల పూర్తి నివేదిక ఇవ్వాలని అధికారులకు నిజమైన అర్హులకే రెండు పడకల గదిని ఇవ్వాలని.. అనర్హులను ఏరివేత ప్రక్రియ చేయాలని స్పష్టమైన ఆదేశాలు ఇచ్చినప్పటికీ అధికారులు మందకోడిగా వారి పనిని కొనసాగిస్తున్నారని ఆరోపణలు జోరుగా వినిపిస్తున్నాయి.ఒకవైపు కోర్టు ఇంజక్షన్ ఆర్డర్ ఉండగా చాటుమారున పట్టాలు పంపిణీ చేయడం ఎంతవరకు సబబు అంటూ నిరుపేద అర్హులైన ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. డబుల్ బెడ్ రూమ్ కు సంబంధించి ఏదైనా దరఖాస్తు తో తహసిల్దార్ సాగర్ మధుకర్ రెడ్డికి కలుస్తే దానిపై కోర్టులో స్టే ఉంది అని చెప్పడం తెలుసు.. కానీ కోర్టు ధిక్కరణలను కూడా బేకాతరు చేస్తూ మాజీ ఎమ్మెల్యే రెండవ పీఏ సమర క్రాంతి ఆయన భార్య సుప్రియ లకు రెండు పడకల గదిని అప్పనంగా అప్పచెప్పారని వాదనలు జోరుగా వినిపిస్తున్నాయి..? ఆ కాలనీలో ఉంటున్న ప్రజలు ఈ వ్యక్తికి ఎలా ఇల్లు వచ్చింది అని గందరగోళం ..మరోవైపు ప్రభుత్వం మారి కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది.దీంతో మరింత ఒత్తిడి ఎక్కువ కావడంతో మాజీ ఎమ్మెల్యే పిఏ కాస్త ఓ ప్రజా ప్రతినిధి సహకారంతో డబుల్ బెడ్ రూమ్ ని కాపాడుకోవడానికి కాంగ్రెస్ కండువా కప్పుకున్నాడని వాదనలు సైతం ఆ నోట ఈ నోట గుసగుసలు మొదలయ్యాయి. ఆ కాలనీలో ఆయన చెప్పినట్టే వినాలట.. ఎందుకంటే ఆయన మాజీ పిఏ అని చెప్పుకోవడం సిగ్గుచేటు.ఇప్పటికైనా స్థానిక అసలు అర్హత కలిగిన లబ్దిదారులకు రెండు పడకల గదులను అందజేయాలని, ఈ విషయాలేవీ మంత్రి దామోదర రాజనర్సింహ కు గాని జిల్లా యంత్రాంగాని కాని తెలియకుండా కొందరు కోవర్ట్ లు తమ పనులను చక్క దిద్దుతున్నట్లు సమాచారం....ఇప్పటి కైనా అధికారులు స్పందించి పూర్తి విచారణ చేపట్టి అర్హత కలిగిన లబ్దిదారులకు డబుల్ బెడ్ రూమ్ లు అందజేయాలని కోరుతూ..దొంగలకు సద్ది కట్టే ఇలాంటి అధికారుల పైన కూడా తగు చర్యలు తీసుకోవాలని పలువురు స్థానికులు కోరుతున్నారు. జిల్లా కలెక్టర్ ఎలాంటి చర్యలు తీసుకుంటారో అనేది చూడాలి.!

# అత్యాచారానికి పాల్పడిన మానవ మృగాన్ని బహిరంగంగా ఉరి తీయాలి

**నిందితున్ని శిక్షించి బాధితులకు న్యాయం చేయాలి**

**ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలి**

**ఉన్నవారికి ఒక న్యాయం పేదవారికి ఒక న్యాయం ఉండకూడదు.**

**బింగి స్వామి కురుమ (కె ఆర్ ఎస్ రాష్ట్ర అధ్యక్షులు)**



**సిద్దిపేట అక్టోబర్ 2 డైలీ రిపోర్ట్:** కొమురవెల్లి మండలం గురువన్నపేట గ్రామంలో కడు పేద కుటుంబానికి చెందిన మైనర్ బాలికపై జరిగిన హత్యాచార ఘటనను ఆయన తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా కురుమ రిజర్వేషన్ పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు బింగి స్వామి కురుమ గజ్వేల్ లో మీడియాతో మాట్లాడుతూ గురువన్నపేట గ్రామంలోని సామజికంగా అభివృద్ధికి నోచుకోని కురుమ గొర్ల కాపార్ల సామాజిక వర్గానికి చెందిన ఏడవ తరగతి చదువుతున్న, కడు పేద కుటుంబానికి చెందిన మైనర్ బాలిక పై షరీఫ్ అనే వ్యక్తి(20) అత్యాచారానికి పాల్పడటం మానవత్వం మంటగలిపే సంఘటన నిందితుని తక్షణమే ఉరితీయాలని డిమాండ్ చేశారు. బాధితురాలికి న్యాయం జరిగే వరకూ కె ఆర్ పి ఎస్ పోరాడుతుందని హెచ్చరించారు. ప్రభుత్వాలు ఎంత కఠిన చట్టాలు తీసుకొచ్చిన ఇలాంటి మానవ మృగాలు ఎక్కడొక చోట ఇలాంటి ఘటన పాల్పడుతున్న అన్నారని ఇలాంటి మానవ మృగాలను వెంటనే ఉరితీయాలి బాధితుల పక్షాన ప్రభుత్వం నుండి పోరాటం చేయాల్సిన అవసరం ఉందని గురువారం బాధితుల పక్షాన మనోధైర్యం ఇచ్చేందుకు ఎమ్మెల్సీ ఎగి మల్లేశం ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు క్యామ మల్లేశం పటాన్చెరు కార్పొరేటర్ పుష్ప నగేష్ గురువన్నపేట బాధితులకు మనోధైర్యం చెప్పేందుకు వస్తున్నారాన్నారు. హర్యానా గవర్నర్ బండార్ దత్తాత్రేయ ఈ ఘటనపై స్పందించిన ప్రభుత్వ స్పందన కరువైందన్నారు. చట్టాలు ఉన్నవారికి ఒక విధంగా పేదవారికి ఒక విధంగా పనిచేస్తున్నాయని ఇది రాజ్యాంగం విరుద్ధమన్నారు. న్యాయం అందరికీ ఒకేలా ఉండాలని ప్రభుత్వం వెంటనే నిందిని శిక్షించి మహిళలకు రక్షణగా ఉంటుందని సందేశం ఇవ్వాలని కోరారు.

# చిట్కుల్లో ఘనంగా మహాత్మా గాంధీ జయంతి




నీలం మధు ముదిరాజ్

**పటాన్చెరువు: అక్టోబర్ 02(డైలీ రిపోర్ట్):** అహింస సిద్ధాంతమే ఆయుధంగా ఆంగ్లేయుల కబంధహస్తాల నుంచి భారత దేశ ప్రజలకు స్వేచ్ఛను ప్రసాదించిన మహోన్నత వ్యక్తి మహాత్మా గాంధీ అని మెదక్ పార్లమెంటు కాంగ్రెస్ పార్టీ కంటెస్టెడ్ క్యాండిడేట్ నీలం మధు ముదిరాజ్ అన్నారు.మహత్మ గాంధీ 155వ జయంతిని పురస్కరించుకొని పటాన్చెరు మండలం చిట్కుల్ గ్రామంలోని మహాత్ముడి విగ్రహానికి పూలమాల వేసి నీలం మధు ముదిరాజ్ ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతావనికి స్వేచ్ఛ, స్వాతంత్ర్యం అందించడం కోసం అహింసా పద్ధతిలో శాంతియుతంగా పోరాటం చేసి అనుకున్న లక్ష్యాన్ని సాధించవచ్చని ప్రపంచానికి చాటిచెప్పిన గొప్ప వ్యక్తి మహాత్మా గాంధీ అన్నారు. గాంధీజీ ఎంచుకున్న శాంతి అహింస మార్గం భారతీయులకే కాదు ప్రపంచానికే స్ఫూర్తినిచ్చిందని కొనియాడారు. అలాంటి మహోన్నత బాపూజీ మార్గం నుంచి నేటి యువత స్ఫూర్తి పొంది ఆయన బాటలో పయనించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి కవిత , మాజీ సర్పంచ్ సుంకరి రవీందర్, మాజి ఉపసర్పంచ్ విష్ణువర్ధన్ రెడ్డి,నారాయణరెడ్డి,కృష్ణ,చాకలి వెంకటేశ్,తదితరులు పాల్గొన్నారు.

# పేదల ఇండ్లను కూల్చడం అన్యాయం

### సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు



**పటాన్చెరు, అక్టోబర్ 02:** హైడ్రా పేరుతో పేదల ఇళ్ళను కూల్చవద్దని, దొంగలని మంచివారిని ఒకే పద్ధతిలో చూడవద్దని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు అన్నారు. ఈరోజు సంగారెడ్డి జిల్లా, అమీన్ పుర్ , పటేల్ గూడా, బిఎస్ఆర్ కాలనీలో హైడ్రా కూల్చి వేసిన పేదల ఇళ్ళను సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎన్. బాల మల్లేష్, సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఈటి నరసింహ, సిపిఐ సంగారెడ్డి జిల్లా కార్యదర్శి జల్లాలుద్దీన్, సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు వి ప్రకాష్ రావు తో కలిసి సాంబశివరావు పరిశీలించారు. సాంబశివరావు మాట్లాడుతూ హైడ్రా ఫామ్ హౌస్ లు, విల్లాలు కట్టుకున్న పెద్ద పెద్ద వారి అక్రమ కట్టడాలు కూల్చడాన్ని మేము ఏమి తప్పు పట్టడం లేదని, పేదల జోలికి రావద్దని ప్రభుత్వానికి తెలియజేస్తున్నామన్నారు. బిల్డర్ల వద్ద నెల నెల జీతభత్యాలనుండి పోగుచేసిన డబ్బుతో కొనుగోలు చేసిన ఇండ్లను కూల్చడం అన్యాయమన్నారు. దాదాపు 26 ఏండ్ల నుండి ఉన్న ఇండ్లను కూల్చారని, వాటిలో ఇటీవలనే గృహప్రవేశం చేసిన ఇండ్లు కూడా ఉన్నాయన్నారు. గత 40 సంవత్సరాల నుండి ఈ భూములు క్రయ విక్రయాలు జరుగుతున్నాయని, వాటికి సంబంధించిన ఈసీలు కూడా రిజిస్టర్ ఆఫీసులలో ఉన్నాయని వారన్నారు. ఒకవేళ హైడ్రా చెప్తున్న ప్రకారం ఈ ఇండ్లు ప్రభుత్వ భూమిలో నిర్మించి ఉంటే 58, 59 జీవో ద్వారా పేదలకు క్రమబద్ధీకరించవచ్చు అన్నారు. ఆ ఇండ్లు చెరువు ఎఫ్ టి ఎల్ లెవెల్, బఫర్ జోన్లలో లేవని వారు తెలిపారు. 100 మంది దోషులు తప్పించుకున్న ఒక్క నిర్దోషి కూడా శిక్ష పడకూడదని చట్టం చెబుతుందని, ఇప్పుడు పేదలను శిక్షించడం ఎంతవరకు తగునని వారి ప్రశ్నించారు. తప్పుడు సర్వే నెంబర్లతో సమాచారం తెలుసుకొని కూల్చివేతలు చేపడితే పూర్తి బాధ్యత ప్రభుత్వం వహించి, పూర్తిగా ఇండ్లు నిర్మించి ఇవ్వాలని, ఒకవేళ ప్రభుత్వ భూమి అయితే క్రమబద్ధీకరించాలని వారన్నారు. ఒకవేళ ఉపయోగపడే చెరువులు, కుంటలలో పేదలు గుడిసెలు వేసుకుంటే ప్రత్యామ్నాయ మార్గాలు చూపాలని, తెలియక భూములు కొనుక్కున్న వారికి నష్టపరిహారం ఇవ్వాలని అన్నారు. నిజంగా అక్రమాలకు పాల్పడ్డ బడా వ్యక్తుల మీద, అనుమతులు ఇచ్చిన అధికారుల మీద చర్యలు తీసుకోవచ్చని సాంబశివరావు తెలిపారు.

# కుల రహిత సమాజం కోసం పోరాటమే కెవిపిఎస్ లక్ష్యం

### అంబేద్కర్ పూలే వంటి మహనీయుల ఆశయ సాధన కోసం కృషి చేద్దాం

### కెవిపిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అతిమేల మాణిక్



**సంగారెడ్డి టౌన్, అక్టోబర్ 02(డైలీ రిపోర్ట్):** కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం( కెవిపిఎస్ ) 26వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా సంగారెడ్డి జిల్లా కేంద్రంలోని సుందరయ్య భవన్లో కెవిపిఎస్ సంఘం జెండా ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు అతిమేల మాణిక్ మాట్లాడుతూ ఆత్మగౌరవం, సమానత్వం, కుల నిర్మూలన లక్ష్యాల సాధన కోసం, అంటరానితనం కులవివక్ష వ్యతిరేకంగా ఒక చారిత్రాకవసరంగా కెవిపిఎస్ 1998 అక్టోబర్ 2వ తేదీ నాడు ఏర్పడిందన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో కుల వివక్ష అంటరానితనంపై వందలాది గ్రామాల్లో వేలాది మంది కార్యకర్తలచే సర్వేలు అధ్యయనాలు నిర్వహించి సుమారు 128 రకాల కుల వివక్ష రూపాలను వెలికి తీసిందన్నారు .వందల సంఘాలను ఐక్యం చేసిందని చెప్పారు. రాష్ట్రంలో ఎస్సీ ఎస్టీ కమిషన్ ఏర్పాటు కోసం దశలవారి పోరాటాలు నిర్వహించి జస్టిస్ పున్నయ్యా కమిషన్ సాధించిన ఘన చరిత్ర కెవిపిఎస్ కు ఉందన్నారు. 2004 నుండి 2013 వరకు సుమారు 10 ఏండ్లు దళిత గిరిజనుల జనాభా దామాషా ప్రకారం ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ నిధులు కేటాయించాలని చట్టం చేయాలని కెవిపిఎస్ అనేక సంఘాలను కలుపుకొని పోరాడి 2013లో ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ చట్టం సాధించిందన్నారు రాష్ట్రంలో దళితుల పైన జరిగిన దాడులు దౌర్జన్యాలకు వ్యతిరేకంగా రాజీలేని ఉద్యమాలు నిర్వహించి బాధితులకు బాసటగా నిలబడిందన్నారు.దళితులపై జరుగుతున్న దాడులను అరికట్టేందుకు ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్టాన్ని పటిష్టంగా అమలుకై పోరాడుతున్నదని పేర్కొన్నారు. కులాంతర వివాహాలు చేసుకున్న జంటలకు రక్షణ కల్పించాలని, పరువు హత్యలను అరికట్టాలని ఉద్యమాలు నిర్వహించిందన్నారు. చర్మకారులు , డప్పు కళాకారుల సమస్యల సాధన కోసం ఉద్యమించిందన్నారు. స్వాతంత్రం వచ్చి 77 ఏళ్లు దాటుతున్న నేటికీ గ్రామాల్లో, పట్టణాల్లో కుల వివక్ష విలయతాండమవుతుందని, వీటిని అరికట్టాల్సినటువంటి పోలీసులు, ప్రభుత్వాలు పట్టించుకోకపోవడం వల్ల ఇంకా దళితులపై దాడులు కొనసాగుతున్నాయని విమర్శించారు. అలాగే ప్రస్తుత ప్రభుత్వం దళితులకు ఇచ్చిన మాట ప్రకారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అభయాహస్తం క్రింద ప్రతి కుటుంబానికి 12లక్షల రూపాయలు ఇవ్వాలని కులాంతర వివాహాలు చేసుకున్న వారికీ పొత్సాహకం 10లక్షలు ఇవ్వాలని వారిలో అర్హత కల్గిన వారికీ ఉద్యోగ ఉపాధి అవకాశలు కల్పించలని సబ్ ప్లాన్ ద్వారా దళిత వాడల అభివృద్ధి కి నిధులు కేటాయించలని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జ్యోతి రావు పూలే సావిత్రిబాయి పూలే వంటి మహనీయుల ఆశయ సాధన కోసం కుల రహిత సమాజం కోసం కెవిపిఎస్ పోరాడుతుందని అన్నారు..ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పి అశోక్ జిల్లా ఉపాధ్యక్షులు మద్దూరి శివకుమార్ జిల్లా సహాయ కార్యదర్శులు ప్రవీణ్ దాస్ జిల్లా కమిటీ సభ్యులు దత్తు మహేష్ ఎం యాదగిరి డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు బాలరాజ్ సీనియర్ పాత్రికేయులు కృష్ణ కెవిపిఎస్ నాయకులు సామాజిక ఉద్యమ నాయకులు శ్రీనివాస్ సుమన్ పవన్ నితిన్ శ్రీహరి ప్రేమ్ కుమార్ ఆనంద్ యాదగిరి శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# 15లోగా జర్నలిస్టులందరి వివరాల సేకరణ

### సంగారెడ్డిలో దరఖాస్తు నమూనా ఆవిష్కరణ .. జిల్లా అధ్యక్షుడు బండారు యాదగిరి



**సంగారెడ్డి:అక్టోబర్ 02(డైలీ రిపోర్ట్):** అర్హులైన జర్నలిస్టు లందరికీ ఇంటి స్థలాలను మంజూరు చేయడమే లక్ష్యంగా వివరాలను సేకరిస్తున్నామని,దరఖాస్తు ఫారమ్‌ను ఈ నెల 15 లోపు సమర్పించాలని తెలంగాణ స్టేట్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ సంఘం (టియుడబ్లుజే ఐ జెయు) సంగారెడ్డి జిల్లా శాఖ అధ్యక్షుడు బండారు యాదగిరి తెలిపారు. బుధవారం సంగారెడ్డి ఐబి లో అప్లికేషన్ ఫామ్ ను విడుదల చేశారు.ఈ వివరాలను రాష్ట్ర యూనియన్ కు అందజేస్తామని పేర్కొన్నారు. తమ సంఘం పోరాటం ఫలితంగా వేలాది మందికి ఇంతకు ముందు స్థలాలు వచ్చాయన్నారు. దశాబ్దాలుగా పని చేస్తున్నప్పటికీ ఇంకా అనేక మందికి రాలేదన్నారు. అందువల్ల అర్హులైన వారందరికీ ఇంటి స్థలాలు అందించడం లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వంతో మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాసరెడ్డి రాష్ట్ర యూనియన్ అధ్యక్షుడు విరాహత్ అలీ ఇతర ముఖ్య నేతలు కృషి చేస్తున్నారని పేర్కొన్నారు వారి కృషిలో భాగంగానే జిల్లావ్యాప్తంగా ఉన్న అర్హులైన వారందరూ వివరాలను ఈరోజు నుంచి సేకరిస్తున్నామని చెప్పారు ఏ ఒక్కరికి కూడా మిస్ కాకుండా అందరికీ న్యాయం జరిగే విధంగా తమ యూనియన్ పోరాటం చేస్తుందని అన్నారు. రాష్ట్ర యూనియన్ ఉపాధ్యక్షుడు ఎమ్ ఎ కె ఫైసల్ సూచన మేరకు జిల్లాలోని అన్ని ప్రాంతాల నుంచి వివరాల సేకరణ ప్రారంభమైందని చెప్పారు.

సంగారెడ్డి పట్టణం,మండలం, కంది మండల దరఖాస్తు ఫారంలను జిల్లా అధ్యక్షుడు బండారు యాదగిరి కి,ప్రధాన కార్యదర్శి విష్ణు , స్టేట్ హౌస్ సైట్స్ కమిటీ సభ్యుడు అన్వర్, ఎలక్ట్రానిక్ మీడియా వైస్ ప్రెసిడెంట్ సిద్ధిఖ్ , శ్రీను , ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు ఆరిఫ్ లకు అందజేయాలన్నారు. పటాన్‌చెరు జర్నలిస్టులు దరఖాస్తు ఫారం లను యూనియన్ బాధ్యులకు అందజేయాలి. హత్నూర మండల జర్నలిస్టులు దరఖాస్తు ఫారం లను సంగారెడ్డిలో సమర్పించాలి.అందోల్, నారాయణఖేడ్, జహీరాబాద్ , సదాశివపేట జర్నలిస్టులు తమ దరఖాస్తు ఫారం లను ప్రెస్‌క్లబ్ అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, యూనియన్ జిల్లా ఆఫీస్ బేరర్‌లకు అందజేయాలని సూచించారు. ఈ నెలాఖరున హైద్రాబాద్ లోజరిగే రాష్ట్రస్థాయి ఆత్మీయ సమ్మేళనంలో ప్రతి జర్నలిస్టు పాల్గొనాలని కోరారు. యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి విష్ణు ప్రసాద్ మాట్లాడుతూ జిల్లాలోని ప్రతి జర్నలిస్టు కూడా వివరాలను నిర్ణీత గడువులోపు సమర్పించాలని కోరారు.ఈ కార్యక్రమంలో సీనియర్ రిపోర్టర్ కృష్ణ, రాష్ట్ర హౌసింగ్ సైట్ కమిటీ సభ్యుడు అన్వర్, టీయూడబ్ల్యూజే ఐజేయు జిల్లా ఉపాధ్యక్షులు మొహమ్మద్ సిద్ధిఖ్, మసూద్ ఇంతియాజ్ ఖాన్, కమ్మరి పాండు,శ్రీను,మహమ్మద్ ఆరిఫ్, పరంజ్యోతి,విల్సన్,అక్మల్,ఎంఏ మతిన్,సంతోష్,హరి,దాసు,షౌకత్ అలీ, శ్రీకాంత్,ఆమెర్,యూసుఫ్, మాచర్ల సతీష్, పుట్నాల లక్ష్మణ్, నాగరాజు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



## గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ జయంతి కార్యక్రమం

**చౌటుప్పల్, అక్టోబర్ 2 (డైలీ రిపోర్ట్ ):** చౌటుప్పల పట్టణ కేంద్రంలో మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా చౌటుప్పల మండల గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ ఆధ్వర్యంలో.. పురపాల కేంద్రంలోని గాంధీ పార్క్ లో ఉన్న గాంధీ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది ఈ సందర్భంగా గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ రాష్ట్ర ఉపాధ్యక్షులు కె వి బి కృష్ణారావు మాట్లాడుతూ... ప్రజలందరూ మహాత్మా గాంధీ చూపిన దారిలో నడవాలని శాంతి, అహింస మార్గమే సమాజానికి మేలు చేస్తుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ సభ్యులు వెన్ రెడ్డి సంధ్య, ఉజ్జిని మంజుల, బొబ్బిల్ల సంధ్య, పోలోజు శ్రీలత, వనం మమత, తూర్పునూరు భవాని, నిమ్మల ఆండాలు, పోలోజు నీరజ, గంజి విజయలక్ష్మి, డాక్టర్ గుండు సుజాత గుండు రూపాని, గొల్లపూడి ప్రమీల, సంగిశెట్టి చందన, తదితర మహిళా సభ్యులు పాల్గొన్నారు.

## స్వాతంత్ర్య ఉద్యమంలో గాంధీజీ నాయకత్వం దేశాన్ని గొప్ప మార్గంలో నడిపించింది

### జిల్లా పరిషత్ ప్రాంగణంలో ఘనంగా గాంధీ జయంతి వేడుకలు

### జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి



**సంగారెడ్డి అర్బన్ , అక్టోబర్ 02(డైలీ రిపోర్ట్):** మహాత్మా గాంధీ జయంతిని పురస్కరించుకొని జిల్లా పరిషత్ ప్రాంగణంలో మహాత్మా గాంధీ విగ్రహానికి జిల్లా కలెక్టర్ / జిల్లా పరిషత్ ప్రత్యేక అధికారి క్రాంతి వల్లూరు , జడ్పీసీఈఓ జానకి రెడ్డి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మహాత్మా గాంధీ భారతదేశానికి శాంతి, అహింస, సత్యం వంటి సూత్రాల ద్వారా మార్గదర్శనం ఇచ్చారని తెలిపారు . స్వాతంత్ర్య ఉద్యమంలో ఆయన నాయకత్వం దేశాన్ని గొప్ప మార్గంలో నడిపించిందన్నారు.గాంధీజీ అందించిన పాఠాలు నేటికీ మనకు ప్రేరణాత్మకంగా నిలుస్తున్నాయి. ముఖ్యంగా గాంధీజీ ఆశయాలు, ఆలోచనలు మన జీవితాలలో నేటికీ ఎంతో ప్రాముఖ్యంసంతరించుకున్నాయి. నేటి యువతకు గాంధీజీ సిద్ధాంతాలను, ఆదర్శాలను పాటించాలనే సందేశాన్ని అందించారు. మహాత్మా గాంధీ ద్వారా వచ్చిన మార్పులు, ఆయన ఆశయాల ప్రాముఖ్యతను వివరించారు. గాంధీ చెప్పిన సత్యం, అహింస మార్గాలు మన సమాజాన్ని ఎలా సక్రమంగా నడిపించాలో చూపుతాయన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉద్యోగులు, వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## కంది సెంట్రల్ జైల్లో ఖైదీల సంక్షేమ దినోత్సవం





**కంది, అక్టోబర్ 2 (డైలీ రిపోర్ట్):** జాతీయ న్యాయ సేవాధికార సంస్థ మరియు రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాల మేరకు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ మరియూ జిల్లా ప్రధాన న్యాయ మూర్తి జి.భవాని చంద్ర సూచనలతో బుధవారం నాడు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి శ్రీ.బి.రమేష్ సెంట్రల్ జైలు, కంది నందు ఖైదీల సంక్షేమ దినోత్సవంలో పాల్గొన్నారు.ఈ సంక్షేమ దినోత్సవం సందర్భంగా న్యాయమూర్తి మాట్లాడుతు ఖైదీలందరికీ సంక్షేమ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారూ. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఖైదీల కుడా హక్కులు ఉంటాయని వాటినీ కాపాడాలని జైలు అధికారులకి తేలిపారు.ఉచితంగా న్యాయ సహాయం అందించడం న్యాయ సేవా అధికార సంస్థ ఉద్దేశం అని ఇది ఖైదీలు కుడా అందిస్తున్నామని వీరి కోరకు న్యాయ సహాయం రక్షణ న్యాయవాది వ్యవస్థ ని సుప్రీం కోర్టు వారు వ్యవస్థను రూపొందించారని ,ఈ ఖైదీలకు ఇది న్యాయవాది లేరో వారికి మా సంస్థ వారికి న్యాయవాదిని ఇస్తుందని ఈ అవకాశం ఖైదీలను ఉపయోగించుకోవాలని కోరడం జరిగింది.ఈ సంక్షేమ దినోత్సవం నందు ముఖ్య అతిథి గా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి.రమేష్ ,జైలు డిఐజి ,జైలు సూపరింటెండెంట్ ,ట్రైనీ కలెక్టర్ శ్రీ మనోజ్ ,జైలు సిబ్బంది ,ఖైదీలు పాల్గొన్నారు.

# గాంధీ జయంతి సందర్భంగా స్వచ్ఛభారత్ దివాస్ ను నిర్వహించినజడ్.పి.హెచ్.ఎస్ ఆయుధ కర్మాగారం ఎన్సిసి విద్యార్థులు









**సంగారెడ్డి బ్యూరో ,అక్టోబర్ 02(డైలీ రిపోర్ట్:** సంగారెడ్డి జిల్లా కంది మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆయుధ కర్మాగారం ఎన్సిసి విద్యార్థులు గాంధీ జయంతి సందర్భంగా బుధవారం స్వచ్ఛభారత్ దివాసును నిర్వహించారు. ఈ ర్యాలీని ఎన్సిసి అధికారి చీలపల్లి విజయ భాస్కర్ జండా ఊపి ప్రారంభించారు. ఎన్సిసి విద్యార్థులు ర్యాలీ లో "మన్ మే రకో ఏకీ సపన, స్వచ్ఛ బనానా హై భారత్ అప్నా", "స్వచ్ఛతాక పాలన్ కరో దేశ్ కో ఆగే బడాయే" అంటు నినాదాలు చేస్తూ తడి చెత్త పొడి చెత్త వేయడానికి వేరు వేరు బకెట్లు ఉంచుకోవాలని కాలనీవాసులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎన్సిసి అధికారి సిహెచ్ విజయభాస్కర్ మాట్లాడుతూ వ్యక్తి గత పరిశుభ్రత మరియు పరిసరాల పరిశుభ్రత వల్ల జీవన ప్రమాణ స్థాయి పెరుగుతుందన్నారు. మనందరం కలిసి పరిసరాలను శుభ్రం చేయడం వల్ల స్వచ్ఛభారత్, స్వస్త్ భారత్ తయారవుతుందన్నారు. ఇది ప్రతి ఒక్కరి ప్రథమ కర్తవ్యం గా భావించాలన్నారు. ఇది చాలా శక్తివంతమైనది దేశాభివృద్ధికి ఎంతో ఉపయోగపడుతుందన్నారు.

## 13వ వార్డులో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులను ప్రారంభించిన మున్సిపల్ చైర్ పర్సన్



**శంకర్‌పల్లి: అక్టోబర్ 02: (డైలీ రిపోర్ట్):** శంకర్‌పల్లి మున్సిపల్ పరిధి 13వ వార్డులో బుధవారం నూతనంగా నిర్మిస్తున్న రూ. 3.6 లక్షల అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులను మున్సిపల్ చైర్ పర్సన్ విజయలక్ష్మి ప్రవీణ్ కుమార్ ప్రారంభించారు. ఆమె మాట్లాడుతూ పట్టణ అభివృద్ధికి ఎల్లవేళలా కృషి చేస్తానన్నారు. ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించే దిశగా పనిచేస్తామన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్, వైస్ చైర్మన్ వెంకట్రాంరెడ్డి, కౌన్సిలర్లు వాణి ప్రకాష్, చంద్రమౌళి, రాధా బాలకృష్ణ, నూర్జహా బేగం తౌఫిక్, కోఆప్షన్ సభ్యులు మహమూద్, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## మొక్కలు నాటడం సామాజిక బాధ్యత: మున్సిపల్ చైర్ పర్సన్



**శంకర్‌పల్లి: అక్టోబర్ 02: (డైలీ రిపోర్ట్):** మొక్కలు నాటడం సామాజిక బాధ్యత అని మున్సిపల్ చైర్మన్ విజయలక్ష్మి ప్రవీణ్ కుమార్ అన్నారు. స్వచ్ఛతా హి 2024 కార్యక్రమంలో భాగంగా బుధవారం ఆమె శంకర్‌పల్లి మున్సిపల్ పరిధి వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయ ఆవరణలో మొక్కలు నాటి నీరు పోశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ కేవలం మొక్కలు నాటితే సరిపోదని చెట్లుగా ఎదిగేంత వరకు పరిరక్షించినప్పుడే బాధ్యత నెరవేరినట్లని పేర్కొన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్, వైస్ చైర్మన్ వెంకట్రాంరెడ్డి, కౌన్సిలర్లు, మునిసిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## మహాత్మా గాంధీ జయంతి కార్యక్రమం లో పాల్గొన్న ఫోరమ్ నాయకులు



**సంగారెడ్డి అక్టోబర్ 3, డైలీ రిపోర్ట్:** మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా సంగారెడ్డి జిల్లా కేంద్రం జిల్లా పరిషత్ ప్రాంగణంలో గల మహాత్మా గాంధీ విగ్రహనికి పూల మాల వేసి నివాళులు అర్పించిన ఫోరమ్ ఫర్ బెటర్ సంగారెడ్డి నాయకులు ఈ సందర్భంగా ఫోరమ్ అధ్యక్షులు శ్రీధర్ మహేంద్ర మాట్లాడుతూ, దేశ స్వాతంత్ర ఉద్యమన్ని కులమతాలకు అతీతంగా దేశ ప్రజల్ని ఐక్యం చేసి అహింస మార్గం ద్వారా దేశ స్వాతంత్ర ఉద్యమం నడిపిన మహాత్మా గాంధీ ప్రపంచంలో ని అనేక దేశాలకు స్ఫూర్తి గా నిలిచారని ఆయన జయంతి ని ఐక్యరాజ్య సమితి సైతం ప్రపంచ అహింసా దినంగా ప్రకటించి మహాత్మా గాంధీని గౌరవించడం భారతీయులకు గర్వకారణం అని,మహాత్మా గాంధీ చూపిన అహింస మార్గం ద్వారా నేటి యువత ప్రజా సమస్య ల పరిష్కారం కొరకు ఉద్యమాలు చేయాలని అన్నారు. ఇట్టి కార్యక్రమం లో ఫోరమ్ ఉపాధ్యక్షులు సజ్జద్ ఖాన్, ప్రధాన కార్యదర్శి అమిదిపురం మహేష్ కుమార్, టీజెస్ యువత అధ్యక్షులు డి పాండు ఫోరమ్ సహా కార్యదర్శి పాండు రంగం, శ్రీకాంత్, కార్యవర్గ సభ్యులు సాయి వరాల, రాము, మల్లేశం,సాంబ, సామాన్విత తదితరులు పాల్గొన్నారు



## ఎంపీ పుట్టా మహేష్ కుమార్ కార్యాలయం లో మహాత్మా గాంధీ, లాల్ బహదూర్ శాస్త్రిల జయంతి వేడుకలు

**ఏలూరు, అక్టోబర్ 02 (డైలీ రిపోర్ట్):** జాతిపిత మహాత్మా గాంధీ, మాజీ ప్రధాని లాల్ బహదూర్ శాస్త్రి ల జయంతి వేడుకలు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. తొలుత గాంధీజీ, లాల్ బహదూర్ శాస్త్రిల చిత్రపటాలకు పూల మాలలు వేసి నివాళులర్పించారు. స్వచ్ఛా హి సేవలో భాగంగా ఎంపీ కార్యాలయ పరిసరాల్లో స్వచ్ఛ భారత్ కార్యక్రమాన్ని నిర్వహించి పరిసరాలను శుభ్రం చేశారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు కాట్రు బాలకృష్ణ (బాలు), నందిగం సీతారామ తిలక్ (బాబి), వేగుంట శ్రీరామ్ (బాలు), వీర్ల ప్రతాప్, నందిగం రవిచంద్రలు మాట్లాడుతూ యువత మహాత్మా గాంధీజీని స్ఫూర్తిగా తీసుకుని అహింస, గ్రామ స్వరాజ్యం, పరమత సహనం కోసం పాటుపడాలన్నారు. ఈ కార్యక్రమంలో యంపి కార్యాలయ సిబ్బంది, స్థానిక కూటమి నాయకులు పాల్గొన్నారు.

## శంకర్‌పల్లిలో ఘనంగా గాంధీజీ జయంతి వేడుకలు



శంకర్‌పల్లి: అక్టోబర్ 02: (డైలీ రిపోర్ట్): బుధవారం గాంధీజీ జయంతి సందర్భంగా శంకర్‌పల్లి మున్సిపాల్టీ ఆవరణలో గాంధీజీ చిత్రపటానికి మున్సిపల్ చైర్ పర్సన్ విజయలక్ష్మి ప్రవీణ్ కుమార్ పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గాంధీ అహింసా మార్గంతోనే దేశానికి స్వాతంత్రం సాధించామని తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్, వైస్ చైర్మన్ వెంకట్రామిరెడ్డి, కౌన్సిలర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

# హెూంగార్డ్ గోపాల్ కు మెరుగైన చికిత్స

### చికిత్సకు ఖర్చు ప్రభుత్వమే భరిస్తుంది...జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు

### ఏఐజి ఆసుపత్రిలో హెూంగార్డ్ గోపాల్ ను పరామర్శించిన జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ



**సంగారెడ్డి బ్యూరో , అక్టోబర్ 2(డైలీ రిపోర్ట్):** మల్కాపూర్ పెద్ద చెరువు వద్ద అక్రమ కట్టడాల కూల్చివేత సమయంలో అనుకోకుండా జరిగిన ప్రమాదంలో హెూంగార్డ్ గోపాల్‌కు గాయాలు కావడంతో సంగారెడ్డి లోని ప్రముఖ ఆసుపత్రి కి తరలించడం జరిగింది . జిల్లా ఎస్పీ రూపేష్ ఆ ఆసుపత్రికి వెళ్లి హెూమ్ గార్డ్ ను పరిశీలించి అతన్ని వెంటనే గచ్చిబౌలి లోని ఏజీ ఆసుపత్రికి తరలించడం జరిగిందని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు తెలిపారు.బుధవారం ఏ ఐ జి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న గోపాల్ ను జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు, ఎస్పీ రూపేష్ పరామర్శించారు. గోపాల్‌కు అందుతున్న చికిత్సపై వారు ఆసుపత్రి చైర్మన్ డాక్టర్ నాగేశ్వర్ రెడ్డితో చర్చలు జరిపారు. గోపాల్‌కు మెరుగైన వైద్యం అందించాలని జిల్లా కలెక్టర్ సూచించారు. ఆసుపత్రి వైద్యులు గోపాల్ త్వరగా కోలుకుంటారని, రెండు రోజుల్లో డిశ్చార్జ్ అయ్యే అవకాశం ఉందని తెలిపారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు హెూంగార్డు గోపాల్‌కు జరిగే అన్ని వైద్య ఖర్చులు ప్రభుత్వమే భరిస్తుందని కలెక్టర్ తెలిపారు. ఆసుపత్రి యాజమాన్యంతో , న్యూ రో సర్జన్ డాక్టర్లతోనూ జిల్లా వైద్యాధికారులు ఎప్పటికప్పుడు చర్చలు జరిపి, గోపాల్ ఆరోగ్య పరిస్థితిని ఆయనకు అవసరమైన అన్ని చికిత్సలు అందేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. గోపాల్ కు పూర్తి ఆరోగ్యానికి అవసరమైన అన్ని సేవలను ప్రభుత్వం అందిస్తుందని స్పష్టం చేశారు. ఆయనకు అవసరమైన స్పీచ్ థెరపీ మరియు ఫిజియోథెరపీ వంటి సదుపాయాలు కూడా ప్రభుత్వమే ఏర్పాటు చేస్తుందని తెలిపారు.ప్రభుత్వం వారి కుటుంబాన్ని అన్ని విధాల ఆదుకుంటుందని కలెక్టర్ అన్నారు . గోపాల్ ఆరోగ్యంపై ఎప్పటికప్పుడు సమాచారం తెలుసుకుంటూ, ఆయన్ను పూర్తిగా కోలుకునే వరకు అన్ని సౌకర్యాలు అందిస్తామని స్పష్టం చేశారు.జిల్లా ఎస్పీ రూపేష్ మాట్లాడుతూ గోపాల్ ఆరోగ్య విషయమై ఎస్ఐ స్థాయి అధికారిచే నిత్యం పర్యావేక్షిస్తూ, ఎప్పటికప్పుడు అతని ఆరోగ్య పరిస్థితిని తెలుసుకోవడం జరుగుతుందని, పోలీసు శాఖ అతనికి అన్ని రకాలుగా అండగా ఉంటుందని, సిబ్బంది సంక్షేమానికి మొదటి ప్రాధాన్యం ఇవ్వడం జరుగుతుందని జిల్లా ఎస్పీ గారు పేర్కొన్నారు.ఈ కార్యక్రమం లో జిల్లా వైద్యధికారిణి గాయత్రి, ఏ ఐ జి ఆసుపత్రి వైద్యులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## బాపూజీని అనుసరిద్దాం - స్వాతంత్ర్యాన్ని కాపాడుకుందాం!: చేవెళ్ళ శాసనసభ్యులు కాలే యాదయ్య ...

చేవెళ్ళ నియోజకవర్గం: అక్టోబర్ 2 (డైలీ రిపోర్ట్):చేవెళ్ల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సత్యాగ్రహమే ఆయుధంగా తెల్ల దొరలతో అలుపెరగని పోరాటం చేసి భారతదేశానికి స్వాతంత్ర్యం సంపాదించి పెట్టిన మహాత్మా గాంధీ జయంతి రోజు, ఆ మహనీయుని స్మరించుకున్న చేవెళ్ళ శాసనసభ్యులు కాలే యాదయ్య.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాలే యాదయ్య మాట్లాడుతూ సత్యవ్రతం, నిజాయితీ, నిగ్రహం, పవిత్రత, శాకాహారం బాపు జీవన విధానం. ఈ జీవన విధానంతో ఎవరైనా మారుతారు. బాపూజీ చూపించిన మార్గంలో నడుస్తూ, ఆయన అవలంభించిన జీవన విధానాన్ని ప్రతి ఒక్కరూ అవలంబిస్తే దేశంలో నేరాలు ఉండవు. అవినీతి, అరాచకాలు ఉండనే ఉండవు. మనమందరం గాంధీజీ ఆచరించి చూపించిన మార్గంలో నడుస్తూ దేశంలో అస్తవ్యస్తంగా ఉన్న పరిస్థితులను గాడిలో పెట్టడమే ఆయనకు ఇచ్చే నిజమైన నివాళి అన్నారు. అదే అసలైన స్వతంత్ర భారతం అని అన్నారు.ఈ కార్యక్రమంలో ప్రజా,ప్రతినిధులు, సీనియర్ నాయకులు ,పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు..



Printed And Published By Bakka Ravinder,on Behalf of Daily Report Publications And broadcasting News, Sangareddy Municipality, Ganesh Nagar HNo 3-11/ Sangareddy District Telangana state , Editor. B. shirisha print code TELTEL.2019/082422 , Cell 8501919707